ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్‌ను నమ్మే రోజులు పోయినయ్..

కెరమెరి, నవంబర్ 27 : పట్టాదారుడు లేదా కౌలు రైతుకి ఎవరికైన ఒక్కరికే రైతుబంధు ఇస్తామని మోసపూరిత ప్రకటన చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు. రోజుకో వాగ్దానం.. పూటకో మాట మార్చుతూ రైతులను మరోసారి ద్రోహం చేయాలని ఆ పార్టీ వ్యవహరిస్తున్నది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కమిట్మెంట్‌తో కాకుండా కన్‌ఫ్యూజన్‌లో ఉన్నాడు. నిలకడ లేని మాటలు, నైతికత పాటించని ఆ నాయకులు రాష్ట్రాని పాలించే హక్కు ఎక్కడిది. ? ఐంతకాలం రైతులను ఏ ప్రభుత్వమైనా పట్టించుకుందా..! సకాలంలో పెట్టుబడి దొరకక, ఎరువులు లభించకా ఎన్నో విధాల ఇబ్బందులు పడ్డం, ఎన్నో కష్టాలు అనుభవించిన్నం. తెలంగాణ ఏర్పడి బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకానే రైతుబంధు, రైతు బీమా పథకాలు అమల్లోకి తీసుకొచ్చి ఆదుకుంది. ప్రజలకు ఏ లోటు రాయ్యకుండా అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందించింది. దీనిని చూసి మేము కూడ అధికారంలోకి వస్తే రైతులతో పాటు కౌలు రైతులకు ఏటా రూ.15 వేల రైతుబంధు ఇస్తామని ప్రకటించారు. మరి ఇప్పుడెందుకు మాట మార్చారు. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తే పట్టాదారుడికే పెట్టుబడి సాయం ఇవ్వరట. ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న వారి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని, రాజకీయ లబ్ధి కోసం గ్యారంటీ, వారంటీ అంటూ చెప్పే వారి కట్టు కథలు బహిర్గతమైంది. వచ్చే ఎన్నికల్లో ఓటుతోనే రైతులు బుద్ధి చెప్పాలి. రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న సీఎం కేసీఆర్‌నే గెలిపించుకోవాలి. - కేంద్రెబాలాజి, ధనోర

24 గంటలతో రెండు పంటలు పండుతున్నయ్..

కౌటాల, నవంబర్ 27 : మాకు తెలంగాణ సర్కార్ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నది. కాబట్టే మేము రెండు పంటలు పండించుకుంటున్నం. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు సక్కగా కరెంటు ఉంటున్నది. గతంల మేము పంటలు వేసినప్పటికీ సరిగా కరెంట్ లేక, నీళ్లు పారక అంతా ఎండిపోయేది. ఖర్చులు పడి భారమయ్యేది. దాంతోటే పంటల కోసం చేసిన అప్పులు పెరిగి తిప్పలువడ్డం. కాంగ్రెస్ పాలనలో కరెంటు అనలు రాకపోతుండే. ఇచ్చే ఆ కొద్దిపాటి కరెంట్ కూడా ఎప్పుడువస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వకపోయేది. కానీ, ఇప్పుడు మేము ఎప్పుడంటే అప్పుడే పంటలకు నీళ్లు పెట్టుకుంటున్నాం. రెండు పంటలు పండించుకొని, చేసిన అప్పులన్నీ ముట్టచెప్పినం. ఇంతటి సాయం చేత్తున్న కేసీఆర్ సారుకు మేమంతా రుణపడి ఉంటాం.
- తాంగ్టె విశ్వనాథ్, తాటిపల్లి, కౌటాల

ధరణిని తీసేస్తే అరిగోసే..

వాంకిడి, నవంబర్ 27 : కాంగ్రెస్ ధరణిని తీసేస్తే రైతులు అరిగోస పడాల్సిదే. మళ్లీ పాతరోజుల మాదిరిగా భూముల వద్ద గొడవలు జరుగుతాయి. ఎందుకో కాంగ్రెస్ నాయకులు కరెంటు,ధరణి మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ధరణిని తీసేస్తే భూ కష్టాలు పెరుగుతయ్.పట్వారీ వ్యవస్థను కాంగ్రెస్ తీసుకువస్తే రికార్డుల్లో లంచాలు ఇచ్చి ఎవరికి ఇష్టం వచ్చిన విధంగా వారు భూములు విన్నీర్లం ఎక్కించుకుంటారు. అటువంటి విధానాన్ని మేము వ్యతిరేకిస్తాం. ఇప్పుడు సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకురావడం వల్ల అంతా బాగానే ఉంది. ఎవరి భూములు వారికే భద్రంగా ఉన్నయ్. ఏ లాంటి భూసమస్యలు లేవు. కాంగ్రెస్ ధరణిని తీసివేస్తామని అంటే ఆ పార్టీకే ఎన్నికలో ఓటుతో తగిన బుద్ధి చెబుతాం. రైతుల కోసం ఇంత మంచి చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుంటాం. - రాము, రైతు, మహగాం గ్రామం

ధరణి రద్దు పేరిట బెదిరింపులా?

అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు

- ఓటుతో తగిన గుణపాఠం చెబుతాం
- కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో వేస్తాం
- హస్తం తీరుపై అన్నదాతల ఆగ్రహం

ఉమ్మడి రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న వ్యవసాయ రంగాన్ని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేసిందని, బీఆర్ఎస్‌తోనే రైతులకు అన్ని విధాలా మేలు జరుగుతుందని అన్నదాతలు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పాలనలో భూములు ఎవరి పేరిట మారుతున్నాయో కూడా తెలియని పరిస్థితి ఉండేదని, తమకు తెలియకుండానే భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరిగేవని మండిపడుతున్నారు. పట్వారీ వ్యవస్థను తిరిగి అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని హస్తం పార్టీ నాయకులు తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఓటుతో తగిన గుణపాఠం చెబుతామంటున్నారు. కాంగ్రెస్ నాయకుల మాటల నమ్మే పరిస్థితి లేదని, వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. అదే సీఎం కేసీఆర్ భూముల వివరాలను సరిచేసి ధరణిపోర్టల్‌లో పకడ్డ ఐదేండ పొందుపర్చారని, రైతులు తమ భూ రికార్డులను సెల్‌ఫోన్ సాయంతో అరచేతిలో చూసుకునే అవకాశం కలిగిందంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలతో పదేళ్లుగా సంతోషంగా ఉన్నామని, ధరణిపోర్టల్‌ను రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపుతామని వారంతా స్పష్టం చేస్తున్నారు.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)

ధరణితో పైసా ఇవ్వాల్సిన పని లేదు..

వాంకిడి,నవంబర్27: రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం తీసుకొచ్చిన ధరణితో మంచి జరుగుతుంది. భూమి రిజిస్ట్రేషన్ కోసం దళారులకు పైసా ఇవ్వాల్సిన పనిలేదు. మధ్యవర్తులు లేకుండానే రిజిస్ట్రేషన్ అవుతుంది. రిజిస్ట్రేషన్‌కు కావాల్సిన డబ్బులను ఆన్‌లైన్‌లోనే చెల్లించడంతో పని కూడా త్వరగా పూర్తవుతున్నది. మధ్యవర్తులకు డబ్బులిచ్చి మోసపోయే బాధలు తప్పినయ్.భూమి రిజిస్ట్రేషన్‌కు అయ్యే ఖర్చు మొత్తం డబ్బులు కూడా ప్రభుత్వానికే చేరుతున్నయ్.ఎలాంటి సమస్యలు లేకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నయ్. రైతులకు గందరగోళం లేకుండా ఉండాలంటే ధరణి ఉండాల్సిందే. మళ్లా కేసీఆర్ ప్రభుత్వాన్నే గెలిపించాల్సిందే. - ఎస్ సోనేవావ్, రైతు, కోవగూడ గ్రామం

ధరణి పోతే దళారుల రాజ్యం నడుస్తది..

వాంకిడి, నవంబర్ 27 : ధరణి పోతే దళారుల రాజ్యం నడుస్తది. ధరణి లేక ముందు భూముల రికార్డులన్నీ పట్వారీ చేతిలో ఉండేవి. ఒకరి భూములను మరొకరి పేరు మీద మార్చేవారు. ఇదంతా తెలియక పోతుండే. మనకు అవసర మున్నప్పుడు పోతే ఆ భూమి మరెవ్వరి పేరుమీదో ఉండేది. ఇప్పుడు ధరణితో ఎక్కడ ఉన్నా భూమి వివరాలను తెలుసుకోవచ్చు. అంతే కాకుండా భూ యజమాని లేకుండా భూ మార్పిడి జరగడం లేదు. ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుంది. కాంగ్రెస్ ఓటేస్తే ధరణిని తీసివేసి దళారుల చేతుల్లో భూ రికార్డులను పెడుతరు. దీంతో రైతులు మళ్లీ వారి చుట్టూ తిరగాల్సి వస్తుది. కాంగ్రెస్ అంటేనే దళారుల రాజ్యం.ధరణి తీసేస్తే భూములు దళారుల చేతుల్లోకే వెళ్తాయి.కాంగ్రెస్ వచ్చేదిలేదేదు. సచ్చేది లేదు.మళ్లీ కేసీఆరే రావాలి.కేసీఆర్ సారుకే మా ఓటు. - ఎమ్ముల శంకర్, రైతు, రామ్‌నగర్, వాంకిడి

మళ్లీ ఆ పాత రోజులు రావొద్దు..

వాంకిడి,నవంబర్ 27: కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి వాళ్లకు ఓట్లస్తే మళ్లీ పాత రోజులొస్తాయి.అలాంటి పరిస్థితి రావొద్దు. మూడు గంటల కరెంట్ సరిపోక గతంలో రాత్రిళ్లు బావుల వద్ద పడి గాపులు పడాల్సిన పరిస్థితి. కాంగ్రెస్ వల్ల కిసట్లో నిద్రపోరాలు మాని కరెంట్ కోసం వేచి చేసే పరిస్థితి ఏర్పడతది. పదేళ్ల క్రితం ఆ పార్టీ పాలనలో రైతులు రాత్రి పూట బావుల కాడికి పోయి ప్రమాదాల బారిన పడిన సందర్భాలు ఉన్నయ్.తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో రైతులు ఇప్పుడుప్పుడే మంచిగా ఉంటున్నరు.రాత్రిపూట కరెంట్ కోసం బావుల కాడికి భయంతో పోయే పరిస్థితి లేదు.మళ్లీ రాత్రి పూట కరెంట్ కోసం జాగారం చేసే రోజులు మాకొద్దు. 24గంటల కరెంట్ ఇచ్చే కేసీఆర్ ప్రభుత్వానికే రైతు మద్దతు. మళ్లీ కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటం. - ఎస్ బలవంత్‌రావ్, రైతు, చిచ్చుపల్లి

ధరణితోనే భూములకు రక్షణ..

వాంకిడి, నవంబర్ 27 : ధరణితోనే రైతుల భూములకు రక్షణ. ఈ పోర్టల్ ద్వారా రైతుల భూములు భద్రంగా ఉన్నాయి. గతంలో భూములు చేతి రాతలతో పట్వార్లు భూములను మార్చేవారు. ఇప్పుడు మార్చే అవకాశం లేదు. కాంగ్రెసోళ్లు దీనిని తీసేసి దీని స్థానంలో భూమాతను తీసుకొస్తే భూములకు రక్షణ ఉండదు. ధరణితో మన చేతుల్లోని ఫోన్‌లో కూడా మన పేరున ఉన్న భూమిని మనం ఎప్పుడుదండో అప్పుడు చూసుకునే అవకశం ఉంది. అంతే కాకుండా ఏమైన అపదోస్తే అమ్ముకునేందుకు కూడా సులభంగా ఉంది. అంతేకాకుండా కోనే వారు కూడా పట్టా భూమి అప్పనో కాదో చూసుకునే అవకాశం ఉంది. దీనిని తీసివేయకూడదు.ధరణిని ఉంచాలే.దీనిని తీసివేస్తం అనోళ్లోళకు సిగ్గుండాలె. రైతులను కష్టాల పాలు చేసే కాంగ్రెసోళ్ల పాలనవద్దు.. వాళ్ల పథకాలు మాకొద్దు. మేమంతా మళ్ల కేసీఆర్ సారుకే ఓటేస్తం. - సాగర్, రైతు, మహగాం గ్రామం

ధరణి తీసేస్తే రైతుల బతుకు ఆగమే..

వాంకిడి, నవంబర్ 27 : కాంగ్రెసోళ్లు ధరణిని తీసేస్తాం. మూడు గంటల కరెంటు ఇస్తామంటున్నరు.కాంగ్రెస్ నాయకుల వాలకం చూస్తుంటే వ్యవసాయ రంగాన్ని తుంగలో తెక్కేలా ఉన్నరు. ధరణిని తీసేస్తే రైతుల బతుకులు ఆగమైతయి. కాంగ్రెస్ పాలనలో రిజిస్ట్రేషన్లన్ను భూసమస్యల పరిష్కారాల కోసం కాళ్లకు చెప్పులరిగేలా తిరిగినా పరిష్కారాలు కాలేదు. పైరవీకారులకు పైసలు ఇస్తే తప్పా పనులు జరిగేవి కావు. పైసలు తీసుకున్నా ఒకరి భూములు ఒకరిపై రాత్రికి రాత్రే మార్పులు జరిగేవి. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ రైతుల బాధలను అర్థం చేసుకుని వీర్వోలతో ఇబ్బందులు లేకుండా ధరణినీ తీసుకొచ్చారు. భూములు అమ్మేవారు.కొనేవారు ఒకరోజు ముందు స్లాట్ బుక్ చేసుకొని రెండోరోజు నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తవుతున్నాయి.కాంగ్రెస్ మళ్లీ దళారుల దందా మొదలు పెట్టడానికే ధరణిని తొలగిస్తామంటున్నారు. కాంగ్రెస్ అచ్చేది లేదు. సచ్చేది లేదు .కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులు బాధలు అనుభవించక తప్పదు. ఇవన్ని తప్పాలంటే మళ్లా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటం. - జీ భీంరావ్, రైతు, ఎస్సీ వాడ

రైతుల అవసరాలు వాళ్లకేం తెలుసు..

వాంకిడి, నవంబర్ 27 : కేసీఆర్ ప్రభుత్వంలో ఇప్పుడు 24 గంటల ఉచిత కరెంట్‌తో మంచిగ మూడు పంటలు పండిస్తున్నం. రైతులకు ఇబ్బందులు లేవు. వ్యవసాయాన్ని పండుగలా చేస్తున్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి వచ్చి వ్యవసాయం మీద కనీస అవగాహన లేకుండ మాట్లాడుతున్నడు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్లు వాడరు అనే విషయాన్ని గుర్తించాలి. ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ నాయకులు ఇష్టమచ్చినట్లు మాట్లాడుతున్నరు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24గంటల కరెంటు రైతులకు ఉచితంగా ఇస్తుంటే కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం ఇలా రైతులతో రాజకీయం చేస్తున్నారు. కాంగ్రెసోళ్లు వ్యవసాయాన్ని దెవలప్ చేత్తమని రైతులను ఆగం పట్టిచ్చేలా ఉన్నరు. ఇప్పుడు అందరం 3హెచ్‌పీ కానీ 5హెచ్‌పీ మోటరును వాడుతన్నం.సామాన్య రైతులు 10హెచ్‌పీ మోటర్లు ఎందుకు వాడుతరు. వ్యవసాయ బావులకు 10హెచ్‌పీ మోటర్లు ఏ రైతుకూడా ఉపయోగించడు. 10హెచ్‌పీ వాడితే బావిలో నీరు త్వరగా ఖాళీ అయిపోవడమే కాకుండా మోటర్ మీద భారం పడుతది. వ్యవసాయం మీద అవగాహన లేని కాంగ్రెస్ నాయకులకు రైతుల పని, వారి అవసరాలు ఏ తెలుసు.అందుకే 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే కేసీఆర్ ప్రభుత్వానికి రైతులుమంతా అండగా ఉంటాం. - సెండే బాబురావ్, రైతు, లద్దిపూర్

మూడు గంటలతో పంటలెలా?

10 హెచ్‌పీ మోటర్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవా?

- కాంగ్రెస్‌పై రైతుల మండిపాటు
- ఆ పార్టీని నమ్మి కష్టాలు కొనితెచ్చుకోలేమని స్పష్టం
- సీఎం కేసీఆర్ వెంటే నడుస్తామని అభిప్రాయం

కాంగ్రెస్ పార్టీ ఇస్తామంటున్న మూడు గంటల కరెంటుతో పంటలెలా పండుతయని రైతులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటుకోసం ముప్పతిప్పలు పడ్డామని, ఆహాల్శలు కష్టపడి సాగు చేసిన పంటలు చేతికివచ్చే దశలో కరెంటు లేక ఎండిపోయేవని గుర్తు చేసుకొని బాధపడుతున్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3 గంటలు కరెంటు సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెప్పడం రైతులను మోసం చేయడమేనని మండిపడుతున్నారు. 10 హెచ్‌పీ మోటార్ల వల్ల ఓవర్‌లోడ్ వచ్చి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడమే కాకుండా భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, పంటలకు నీరు అందించలేని దుస్థితి వస్తుందని చెబుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటును అందిస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చారని కొనియాడుతున్నారు. కాంగ్రెస్‌ను నమ్మి తిరిగే కరెంటు కష్టాలను కొని తెచ్చుకునే పరిస్థితుల్లో లేమని, రైతుబిడ్డ కేసీఆర్ వెంటే నడుస్తామని స్పష్టం చేస్తున్నారు. - కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)

మూడుగంటల కరెంటుతో వ్యవసాయం చేయలేం

వాంకిడి, నవంబర్ 27 : మూడుగంటల కరెంటుతో వ్యవసాయం చేయలేం. మళ్లీ వలసలు మొదలైతాయి. కరెంటు ట్రైంకర్ రాదు.పంటలు పండవు. పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక మళ్లీ రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుంది. తెలంగాణలో సీఎం కేసీఆర్ దయతో రైతులందరం ఏరంగే కరెంటు బతుకుతున్నం.కాంగ్రెస్ పాలన చూసినం.ఎవ్వసం చేయలేక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఆ రోజులు మాకు వద్దు. మళ్లీ మోసపోయి కష్టాలు తెచ్చుకోం. సీఎం కేసీఆర్ వచ్చినంక కరెంటు కష్టం తప్పింది.ఇండ్లకాడా బావుల కాడ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తండు. కరెంటు ఇచ్చే, సీఎం కేసీఆర్ ఉన్నండ్. దిక్కుమాలిన కాంగ్రెస్‌తో మాకు పనిలేదు. రైతులమంతా బీఆర్ఎస్‌తోనే ఉన్నం.మళ్లీ కేసీఆర్‌నే గెలిపించుకుంటాం. - కే నాన్నయ్య, రైతు, ఖమాన గ్రామం

మూడు గంటలతో భూములన్నీ బీళ్లు గాకటే..

కౌటాల, నవంబర్ 27 : కాంగ్రెస్ నాయకులు చెప్పే మూడు గంటల కరెంటుతో పచ్చని పంటలు పండే మా భూములన్నీ బీళ్లుగా మారుడే ఇగ. రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు కేసీఆర్ సారు రైతుల కోసం 24 గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రెస్ నాయకులకు ఎందుకు ఇంత బాధ అయితున్నది. కాంగ్రెస్ నాయకులకు మేము సక్కగా బతుకుడు ఇష్టం లేదేమో. కేసీఆర్ సారు పుణ్యమా అని రైతులంతా ఎలాంటి బాధలు లేకుండా సక్కగా మంచి పంటలు పండించుకొని సంతోషంగా ఉంటున్నరు. మాకు ఇంతటి సాయం చేస్తున్న కేసీఆర్ సారు లాంటి నాయకుడే మాకు కావాలి. రాబోయే ఎన్నికల్లో మేమంతా కేసీఆర్ సారుకే మద్దతు ఇస్తాం. మళ్లా కేసీఆరే సీఎం కావాలి. - ధనుకర్ అశోక్, తాటిపల్లి, కౌటాల

మునుపు అరిగోస పడ్డాం..

కౌటాల, నవంబర్ 27 : మునుపు కరెంటు లేక అరిగోసపడ్డం. కాంగ్రెస్ ఉన్నన్ని రోజులు ఆ గోసలు చెప్పలేనివి. ఆ టైంల ఇండ్లలోకి కరెంట్ సక్కగా ఉండకపోయేది. ఇగ పంటలకు కరెంటు కావాలంటే సార్లు బాగా పైసలు కావాలనే వాళ్లు. ఇంకా పంటలకు ఎక్కడ కరెంటు ఇచ్చిండ్లు. అన్ని పైసలు మా దగ్గర ఉంటే మేము ఎవ్వసం ఎందుకు వేసుకుంటాం. కాంగ్రెస్ పాలన ఉన్నన్ని రోజులు మమ్ములను పట్టించుకున్న పాపానపోలేదు. అసువంటిది తెలంగాణ సర్కార్ వచ్చినంక మా కోసం ఉచితంగా కరెంటు ఇచ్చి, 24 గంటలు కటింగ్ లేకుండా ఇస్తున్నారు. ఇంత సక్కగా కరెంటు ఇచ్చే సర్కార్‌ను మెచ్చుకునేది పోయి, మూడు గంటలే సరిపోతదా... 10 హెచ్‌పీ మోటర్ సరిపోతది అనుడు వాళ్ల మూర్ఖత్వం. అందుకే ఇలాంటి నాయకులను ఎచరూ నమ్మరు. - నాగపురు నారాయణ, గూండాయిపేట, కౌటాల

అన్నీ ఉత్తమాటలే..

కౌటాల, నవంబర్ 27 : కేసీఆర్ సారు పుణ్యం తోటే మా పంటలు మంచిగా పండుతున్నయ్. ఇంతకుముందు మా నాన్నవాళ్లు వ్యవసాయం చేసేటప్పుడు సక్కగా కరెంటు ఉండకపోయేది. యేటా వేసిన పంటలతో లాభాలు లేకపోగా తిరిగి అప్పులయ్యే పరిస్థితి ఉండేది. కానీ, తెలంగాణ వచ్చినంక మాకు 24 గంటల కరెంట్ ఉంటున్నది. దీంతో మాకు అవసరమున్నప్పుడు పంటలకు నీళ్లు పెట్టుకుంటున్నం. మా నాన్న వాళ్లు చేసిన అప్పులన్నీ ఇప్పుడు తీరినయ్. మా కోసం ఇంతటి సాయం చేస్తున్న కేసీఆర్ సారుకు మేమంతా రుణపడి ఉంటం. కాంగ్రెస్ నాయకులు అన్నీ ఉత్తమాటలు చెప్తున్నరు. 3 గంటల కరెంటుతో పంటలు ఎట్లా పండుతయి. ఏ పంట కూడా పండదు. ఆ విషయం కూడా ఆ పార్టీ నాయకులకు తెల్వదు. అసొంటి నాయకులను దగ్గరికి కూడా రానియ్యద్దు. - రోహినే నితేశ్, తాటిపల్లి, కౌటాల

మోటర్ల గురించి వాళ్లకేం తెలుసు..

సిర్పూర్(టీ), నవంబర్ 27 : కాంగ్రెస్ విధానంతో రైతులకు ఇబ్బందులు తప్పెలా లేవు. మూడు గంటల కరెంట్ ఇచ్చి 10 హెచ్‌పీ మోటర్ ద్వారా పొలానికి నీళ్లియ్యాలె అంటున్నరు. ఆ మోటర్ కొనే స్థోమతే నా దగ్గర లేదు. కాంగ్రెసోళ్లకు కొన్నరా మరి. ఐనా అంత పెద్ద మోటర్లు అందరూ పెట్టుకొని ఒకేసారి కరెంట్ ఒత్తుతే ట్రాన్స్‌ఫార్మర్లే ఉంటదా. ఆ ప్రెషర్‌కు నీల్లు బాగా వచ్చి మడి తడవదు. దీనిని బట్టి మస్తే కాంగ్రెస్ నాయకులకు ఏం తెల్వదనిని అర్థమైతున్నది. వాళ్లా విధానం గాలిలో అద్దాల మేడ కట్టినట్టుంది కనీసం జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నరు. - కిర్నరే సుశీల, మహిళారైతు, హుడుకులి

కాంగ్రెస్‌ను నమ్మితే ఎవ్వసం ఆగమే...

సిర్పూర్(టీ), నవంబర్ 27 : కాంగ్రెస్‌ను నమ్మితే ఎవ్వసం ఆగమైతది. మూడు గంటల కరెంట్‌తో పంటలకు సకాలంగ నీళ్లందక ఎండిపోయి నష్టం జరిగే అవకాశం ఉంది. సాగుకు 24 గంటల కరెంట్ అవసరం లేదని మూడు గంటలు సరిపోతుందని ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్రు. మూడు గంటల కరెంట్ ఇచ్చే పరిస్థితి ఏ విధంగా ఉండేదో అప్పుడు మనందరం కండ్లారా జూసినం. సక్కగా కరెంట్ లేక, పంటకు నీటి తడి పెట్టలేక ఇబ్బందులువడ్డం. మళ్లా గా పరిస్థితి అసలే రావద్దు. తొమ్మిదేండ్లుగా ఆ ఇబ్బందుల్లేవు. రైతుల మేలుకోరే కేసీఆర్ పాలనకావాలి. - దుంద్రెదత్తు, రైతు, హుడుకులీ

కరెంటు మంచిగా ఉంటుంది..

కౌటాల, నవంబర్ 27 : మాకు ఎవ్వసానికి ఇప్పుడు కరెంటు మంచిగా ఉన్నది. ఇంతకుముందు అసలు కరెంటు ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో కూడా తెల్వకపోయేది. పంటలు మొత్తం ఎండిపోయేటివి. చాలా ఇబ్బందులు వడ్డం. సరకం అంటే ఏందో జూసినం. చాలా మంది రైతులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నరు. కానీ ఇప్పుడు మా పంటలకు ఎప్పుడు కావాలంటే అప్పుడు పొలానికి పోయి నీళ్లు పెట్టుకుటున్నం. మా పంటలకు డోకా లేదు. కాంగ్రెసోళ్లు 24 గంటలకు బదులు 3 గంటలు సరిపోతదంట్రు. ఆ కరెంటుతోటే పంట లెట్ల పండుతయో వాళ్లే చెప్పాలే. కేసీఆర్ సారే మాకు కావాలి. - పోరెడ్ బాజీరావు, తుమ్మిహట్టి , కౌటాల

కాంగ్రెసోళ్లవి అబద్ధపు మాటలు..

కౌటాల, నవంబర్ 27 : కాంగ్రెసోళ్లు అన్నీ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నరు. అదే కేసీఆర్ సార్ మా కోసం ఎంతటి మంచి పనులు చేస్తుండు. మేం అడుగకున్నా మా కోసం అన్నీ చేస్తుండు. మా పంటలకు ఎప్పటికీ 24 గంటలు ఉచితంగా కరెంటు ఇస్తున్నాడు. అదే కాంగ్రెసోళ్లు వాళ్లా పాలనల ఎటూ సరి పోని కరెంటు ఇచ్చి, దానిహ్యూడా పైసలు తీసుకున్నరు. ఇంతటి సాకర్యం కల్పిస్తున్న కేసీఆర్ రైతుల పక్షాన దేవుడు. కాంగ్రెస్ నాయకులు మాత్రం ఇచ్చే కరెంటును కట్ చేసి రైతులను ఇబ్బందులకు గురి చేసేటట్లు మాట్లాడుతున్నరు. అది మంచిదికాదు. - మడావి భీంరావ్, తుమ్మిహట్టి, కౌటాల